తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం,08.05.2024 పేజీలు : 08
Follow :

# బీజేపీవి మత ప్రచారాలు

## గడ్డంవంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి : ఎం ఎల్ సి బల్మూరి వెంకట్

### శ్రీ రాముడు అందరివాడు: ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి,మే 08(జనంసాక్షి):** పెద్దపల్లి పట్టణంలోని ఆర్కే గార్డెన్ లో బుధవారం రాష్ట్ర (ఎన్ ఎస్ యు ఐ )జిల్లా అధ్యక్షులు అన్వేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాలతో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలతో, కాంగ్రెస్ నాయకులతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర( ఎన్ ఎస్ యు ఐ) అధ్యక్షులు-శాసనసభాపతి, బల్మూరి వెంకట్, పార్లమెంట్ అభ్యర్థి గడ్డంవంశీకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుద్దిల్ల శీను బాబు హాజర య్యారు. ముందుగా బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ తెలంగాణ పేరుతో తెలంగాణ లో కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాల పాలనలో అధికారం చేతబట్టి దొరల పాలన రాష్ట్రంలో జరిగిందని తల్లి సోనియాగాంధీ తెలంగాణ ప్రకటించిన అనంతరం తెలంగాణ అధికారంలోకి వచ్చిందని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఇంటికో ఉద్యోగం, అని యువతకు అన్యాయం చేసిందని అన్ని వర్గాల ప్రజలకు మోసం జరిగిందని అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గ్రహించి బి ఆర్ ఎస్ ను ఓడ కొట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజే తెలంగాణ రాష్ట్రంలో ఒక బీసీ మహిళ , ఒక దళిత మహిళలకు మంత్రి స్థానం కల్పించాలని. మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు పతకాలలో మొదటి రోజే తెలంగాణ రాష్ట్రంలో మహిళలకి ఉచిత ప్రయాణం కల్పించారని, అనంతరం 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్. రైతు బంధు. ప్రవేశపెట్టారని బిజెపి కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో

మిగతా 2లో..

# అభివృద్ధికి చిరునామా 'బీఆర్ఎస్'

మతాల పేరిట విద్వేషాలు రగిల్చే కమలం

కాంగ్రెస్ రిక్త హస్తం.. చేయి పార్టీ తెచ్చిన కరువుది

మానకొండూరు రోడ్ షోలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్



**మానకొండూరు, ఆర్ సి, (జనంసాక్షి):** అభివృద్ధి ధ్యేయంగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, సంక్షేమ ఫలాలు అందరికీ అందించే కారు పార్టీ కావాలా, మతాల పేరిట విద్వేషాలు సృష్టించి, ప్రజ లను అయోమయానికి గురి చేసే కమలం, రిక్త హస్తాలతో, అబద్ధాల హామీలతో, పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీ , కావాలో ఎవరికి మద్దతు ఇస్తారో తేల్చుకోవలసిన సమయం ఆసన్నమైందని కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. గులాబీ జెండా ప్రజలకు అండ అని తేల్చి చెప్పారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, మహాలక్ష్మి పథకం కింద ?2, 500 ప్రతి మహిళకు, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ ఎంతమందికి అందిందని సభాముఖంగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ అమలులో లేవని విమర్శించారు. ఇదేనా మీరు కోరుకున్న మార్పు అని ప్రజలను ప్రశ్నించారు. అబద్ధపు హామీలను నమ్మి మోసపోతే గోసపడతారని , ప్రజలకు సూచించారు. బుధవారం మండల, నియోజకవర్గ, కేంద్రమైన మానకొండూరులోని మార్కెట్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బుధవారం వేములవాడ లో జరిగిన భాజపా సభలో ప్రధాని మోదీ తెలంగాణ గురించి ఒక్క మాట మాట్లాడలేదని ఆరోపించారు. రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం 500 కోట్ల రూపాయలు కేటాయించాలని తాను డిమాండ్ చేసినప్పటికీని, ప్రధాని నిధుల కేటాయింపు పై హామీ సైతం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బండి సంజయ్ కుమార్ సభా వేదికపై మోదీని పొగడడానికే సమయం సరిపోలేదని, ఇక అభివృద్ధి గురించి ఏం మాట్లాడతారని, ఆయన

మిగతా 2లో..



# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా

కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ మద్దతు

**కరీంనగర్ బ్యూరో, మే 08 (జనంసాక్షి):** బిల్డర్లు, నిర్మాణ రంగ కార్మికులకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హామీ ఇచ్చారు. కరీంనగర్ జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశానికి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి కరీంనగర్ నగరం దినదినాభివృద్ధి చెందుతుందని, తాను ఎంపీగా గెలిచిన తర్వాత నిర్మాణరంగ వ్యవస్థను పటిష్టపరిచి, బిల్డర్లను, కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా సంఘం తరపున ఉన్న ఓట్లన్నీ హస్తం గుర్తుపై వేయించి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బిల్డర్లు రాజేందర్ రావుకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు హస్తపురం నారాయణ, మేక శ్రీనివాస్, కోశాధికారి దుర్గం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ .. మహిళలతో భారీ ర్యాలీ



**వేములవాడ మే 8 (జనంసాక్షి)**

ఈనెల 13 న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు ని గెలిపించాలని వేములవాడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 10 వేల మంది మహిళలతో రాజేందర్ రావుకి స్వాగతం పలికారు .మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూరెండున్నర కిలోమీటర్లు ర్యాలి తో మహిళలు తరలి వచ్చారు,బీజేపీ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.ప్రధాని వేములవాడ కి వచ్చి ఏదో ఇస్తారని అనుకున్నాం. ఆయన ఏమి ఇయ్యకుండానే వెళ్ళిపోయారు .కేసిఆర్ ఏటా 100 కోట్లు ఇస్తా ఇక్కడే నా పెళ్లి అయింది..ఆలయ అభివృద్ధికి 500 కోట్లు ఇస్తా అన్నారు .మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి తో విటీడీఏ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అలయ అభివృద్ధికి 20 కోట్లు మంజూరు చేశారు.బండి సంజయ్ ప్రసాద్ స్కీమ్ ద్వారా వేములవాడ ఆలయానికి నిధులు తీసుకొస్తారు అనుకున్నాం..ఇవాళ ప్రధాన మంత్రి వస్తె రాజన్న ఆలయానికి నిధులు ఇస్తారని అషించాం..కానీ నిధులు ఇవ్వకుండానే దర్శించుకొని పోయారు .ఆయన ఉత్తర కాశీ లో పోటీ చేస్తూ దక్షిణ కాశి లో దర్శనం చేసుకుంటున్నారు ఆ విషయం చెబుతారనుకున్నం..అది చెప్పకుండానే వెళ్ళి పోయారు..వేములవాడ కి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం.వేములవాడ పట్టణాల్లో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్లు

మిగతా 2లో..

# పోలింగ్ సజావుగా జరిగేలా కృషి

**సెక్టోరల్ అధికారుల శిక్షణ తరగతుల్లో అబ్జర్వర్, కలెక్టర్**

నిజామాబాద్ బ్యూరో(జనంసాక్షి):ఈ నెల 13న కొనసాగనున్న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సెక్టోరల్ అధికారులు కృషి చేయాలని నిజామాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ఎన్నికల సెక్టోరల్ అధికారులకు మలి విడత శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. శిక్షణ తరగతులకు ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ విచ్చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సెక్టోరల్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, పరిశీలించాల్సిన విషయాలపై అంశాల వారీగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రక్రియకు

మిగతా 2లో..





# సింబల్ లోడింగ్ యూనిట్లకు పటిష్ట భద్రత

జిల్లా ఎన్నికల అధికారి
ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి,మే 08(జనంసాక్షి) :** భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చామని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో పెద్దపల్లి, రామగుండం, మంథని మూడు నియోజకవర్గాలకు చెందిన సింబల్ లోడింగ్ యూనిట్లతో పాటు, రిజర్వ్ యూనిట్ లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,వివి ప్యాట్లలో అభ్యర్థుల చిహ్నాలను లోడ్ చేయడానికి ఉపయోగించే పరికరాలను సింబల్ లోడింగ్ యూనిట్లు అంటారని, సింబల్ లోడింగ్ యూనిట్ లను ఫలితాలు ప్రకటించిన తర్వాత కనీసం 45 రోజుల పాటు స్ట్రాంగ్ రూంలో ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, తహసిల్దార్ లు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్ లు, ఈ.డి.ఎం. కవిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సరైన రసీదులు లేకుండా తరలిస్తున్న చీరలు స్వాధీనం

కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా తరలిస్తున్న డబ్బు , మద్యం , చీరలు, ఇతర బహుమతులుగా పంపిణీ చేయు వస్తువుల సరఫరాలను అరికట్టేందుకు కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోర్టు చౌరస్తా వద్ద నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో (టిఎస్ 13 ఇబి 2549) ఈకో వాన్ లో సరైన రసీదులు లేని అక్రమంగా తరలిస్తున్న దాదాపు 3 లక్షల రూపాయల విలువ చేసే 400 చీరలతో పాటు ఇతర దుస్తులను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన చీరలను తదుపరి ప్రక్రియకు అధికారుల వద్దకు తరలించామని తెలిపారు.

### స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలి

పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ



పెద్దపల్లి మే 8 (జనం సాక్షి)

ఈనెల 13న జరిగే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఆర్ కృష్ణ, సుబ్బారావు, ఎస్సైలు లక్ష్మణ్ రావు, ఓంకార్ యాదవ్, శ్రావణ్ కుమార్, శ్రీధర్, అశోక్ రెడ్డి, మల్లేష్ , సాయుధ బలగాల అధికారులు పాల్గొన్నారు..

## జప్తు చేసిన నగదు విడుదల..

పెద్దపల్లి(జనంసాక్షి):పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 87 లక్షల 99 వేల 732 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 86 లక్షల 33 వేల 332 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 32 లక్షల 14 వేల 790 రూపాయలు,పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 18 లక్షల 35 వేల 910, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో× 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో× 57 లక్షల 40 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 19 లక్షల 5 వేల 20 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు..సరైన ఆధారాలు సమర్పించని కారణంగా లక్షా 66 వేల 400 రూపాయలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.



# కేంద్రంలో అధికార మార్పు అవసరం

పదేళ్లలో పేదల ఆర్థిక ప్రయోజనం కోసం ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలే

ప్రజాసంఘాల జేఏసి రాష్ట్ర చైర్మన్ వెంకట నారాయణ

**హుజూరాబాద్, మే 8 (జనంసాక్షి):**కేంద్రంలో ఆర్థిక, సామాజిక విధానాలకు నిరంకుశంగా పాలిస్తున్న మోదీ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసి రాష్ట్ర కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం హుజూరాబాద్లో ప్రజా సంఘాల జేఏసి ఆధ్వర్యంలో 'ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం–సామాజిక న్యాయం సాధించుకుందాం, కేంద్రంలో మార్పు కోసం ఓటేద్దాం' అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వెంకట నారాయణ మాట్లాడుతూ....ఎన్నికల్లో ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టినట్లే కేంద్రంలో కూడా ఆర్థిక, సామాజిక విధానాలు తిరోగమన దిశలో పాలిస్తున్న మోడీ ప్రభుత్వంను గద్దెదించే రోజులు దగ్గరపడ్డాయని, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం అటకెక్కించి సబ్ కా భక్వాస్ అన్న రీతిలో జీఎస్టి పేరుతో పేద ప్రజలను నయవంచన చేసి కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టిందని ఆచార్య కూర వేదన పత్రం చేశారు. దేశంలో 8 లక్షల పేద రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ వ్యవసాయాన్ని సంశోభం నుండి కాపాడలేకపోయారని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధరలను ఇవ్వలేకపోయారని ఆందోళన



వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ పాలనలో రైతు, వృత్తి రేక, ఆర్థిక విధానాలలో తల్లడిల్లిన ప్రజలు కేంద్రంలో మార్పు దిశగా ఓట్లు వేయాలని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. మోదీ హయంలో సంపన్నులే బాగుపడ్డారని పేదలు, నిరుపేదలు పేదలుగానే ఉన్నారన్నారు. జీఎస్టీ పేరుతో చిన్నపిల్లలు తాగే పాల మీద, డైపర్స్ మీద, గాజుల మీద పన్నులు వేసిన మోడీ ప్రజల కోసం ఏమి చేయలేదన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కేంద్రంలో మార్పు కోసం బీజేపీ ఓడించాలని అన్నారు. ఈ సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ సంగని మల్లేశ్వర్, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లానీ శ్రీనివాస్, కేయూ విద్యార్థి జేఏసీ నాయకులు డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టులు, నిఘా బృందాల పనితీరును పరిశీలించిన అబ్జర్వర్

**నిజామాబాద్ బ్యూరో, (జనంసాక్షి, మే 8) :** ఎన్నికలలో ప్రలోభాలను నిలువరించేందుకు వీలుగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు డీ.ఎం. నెమ్మీ విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను సందర్శించడంతో పాటు నిఘా బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలిస్తున్నారు. పోలింగ్ కు సమయం సమీపించడంతో తనిఖీలను మరింత ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే బుధవారం మాధవనగర్ లో కొనసాగుతున్న చెక్ పోస్టు తనిఖీ చేశారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఎంత మొత్తంలో అక్రమ నగదు, వస్తువులు, మద్యం నిల్వలు స్వాధీనం చేసుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీల వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న నిఘా బృందాల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలింగ్ కు సమయం సమీపించిన నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు నగదు, మద్యం పంపిణీ జరిగే అవకాశాలు ఉన్నందున గట్టి నిఘా కొనసాగించాలని అబ్జర్వర్ సూచించారు. ముఖ్యంగా సాధారణ సమయాలకంటే ప్రస్తుతం పెద్ద మొత్తంలో మద్యం రవాణా జరిగే అవకాశాలు ఉన్నందున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. అబ్జర్వర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

ఇస్తాం.రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి..మృదు స్వభావి..సింగిల్ విండో చైర్మన్ గా చేశారు..నాకు ఎమ్మెల్యే గా ఎలా అవకాశం ఇచ్చారో ఎంపి గా రాజేందర్ రావు కి అవకాశం ఇవ్వండి..నేను ఎమ్మెల్యే గా..రాజేందర్ రావు ఎంపిగా మేము ఇద్దరం కలిసి జోడెద్దుల లాగా పనిచేస్తాం. .వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.మోడీ 400 సీట్లు అడుగుతున్నారు.. రాజ్యాం గాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తివేయాలని చూస్తున్నారు .ఎస్సి, ఎస్టీ, బీసీ ల రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్ర జరుగుతోందని అన్నారు. రాహుల్ గాంధీ రిజర్వేషన్లు పెంచుతమని పాంచ్ న్యాయ్ లో హామీ ఇచ్చారు ,ప్రధాన మంత్రి గా రాహుల్ గాంధీ కాగానే రిజర్వేషన్లు పెరుగుతాయి. మొన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిన విధంగా బీజేపీ నీ ఇంటికి పంపించాలి అని అన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా వేములవాడలోని రాజరాజేశ్వర స్వామినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆయన వెంట ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

### బీజేపీ మత ప్రచారాలు చేస్తోంది

ఉండి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గాడిది గుడ్డు కూడా ఇవ్వలేదని సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని ఇప్పుడు రాముడి పేరు చెప్పి మత ప్రచారాలకు దిగజారుతున్నారని శ్రీరాముని పేరుతో ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని హిందువులకు పూర్వకాలం నుండే ప్రజల గుండెల్లో శ్రీరాముడు సీత ఉన్నారన్నారు. జైశ్రీరామ్ అంటున్నారు కానీ సీత పేరు ఎత్తుతలేరని మండిపడ్డారు. సీత లేకుంటే శ్రీరాముడు ఎక్కడివాడు అన్నారు మేము కూడా జై సీత జైశ్రీరామ్ అంటాం అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నాయకులు చేస్తున్న ప్రచారం విడ్డూరంగా ఉందని అన్నారు. అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కాకముందే తెలంగాణ ప్రజలకు శ్రీరాముడి తల్వాలు అని ప్రజలకు పంచిపెట్టారని. ఏ మందిరం నిర్మించిన అనంతరం విగ్ర ప్రతిష్టాపన అనంతరం తల్వాలు పంచుతారు కానీ బిజెపి వాళ్లు మూడు నెలలు ముందే తల్వాలు పంచారని అన్నారు. ఇక్కడి ప్రజలకు తెలవనట్టు వీళ్లేదో ఇప్పుడే శ్రీరాముడు పేరుతో మత ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ యువ నాయకులు పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజలకు, యువతకు మేలు జరుగుతుందని ముఖ్యంగా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి అన్నారు.జడ్పిటిసిలు ప్రకాష్ రావు, బందారి రామ్మూర్తి, ల తోపాటు కదారి సునీల్, నూగిళ్ళ మల్లయ్య, బొద్దుపల్లి సంపత్, వునుగొండ శ్రీధర్ పటేల్,అవినాష్, అష్రఫ్ షరీఫ్, ఎన్ ఎస్ యు ఐ మంచిర్యాల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

### అభివృద్ధికి చిరునామా 'బీఆర్ఎస్'

బండి సంజయ్ పై పరోక్షంగా చురకలంటించారు. కరీంనగర్– వరంగల్ ప్రధాన రహదారి, కరీంనగర్ జిల్లాకు కు రైల్వే లైన్, కరీంనగర్ జిల్లాకే తలమానికమైన తీగల వంతెన తన హయాంలోనే జరిగాయని ప్రజలకు వివరించారు. ఇప్పుడు జరిగే ఎన్నికలు, ఆషామాషీ ఎన్నికలు కావని, అభివృద్ధి–విద్వేషాల మధ్య పోటీ అని వ్యాఖ్యానించారు. కొండగట్టు అంజన్న ఆలయానికి 336 ఎకరాలు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, పోరాడి ఆలయానికి కేటాయించాను అని చెప్పారు. అంతకుముందు మానకొండూరు చేరుకున్న వినోద్ కు పార్టీ శ్రేణులు, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. మార్కెట్ కూడలి నుండి తూర్పు దర్వాజా కూడలి వరకు మహిళలు, పార్టీ శ్రేణులతో ప్రధాన వీధి కిక్కిరిసిపోయింది. ఎమ్మెల్సీ రమణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, జెడ్పిటిసి, పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు గడ్డం నాగరాజు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ శ్రేణులు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు.

## పోలింగ్ సజావుగా జరిగేలా కృషి

ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని హితవు పలికారు. ఇదివరకు కూడా ఇవే బాధ్యతలను నిర్వర్తించాం కదా అనే భావనతో విధులను ఎంత మాత్రం తేలికగా తీసుకోకూడదని, ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జాగ్రత్తలు సూ చించారు. ఎవరైనా విధుల పట్ల అలసత్వాన్ని ప్రద ర్శిస్తూ నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా ఈ.వీ.ఎంల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, పక్కాగా నిబంధనలు పాటించాలని అన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందే ఉదయం ఆరు గంటలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని, పోలింగ్ బృందంలోని అధికారులు, సిబ్బంది అందరూ హాజరయ్యారా లేదా అన్నది చూసుకోవాలని, పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రిని సక్రమంగానే అందించారా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. అదనపు పోలింగ్ సామాగ్రిని తమ వద్ద అందుబాటులో ఉండేలా సెక్టోరల్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందించిన బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవడం, చెక్ చేయడం వంటివి చేయకూడదని అన్నారు. పోలింగ్ రోజున ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ ప్రారంభం అయ్యేలా చూడాలని, ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి మాక్ పోల్ జరిపించాలని సూచించారు. మాక్ పోల్, పోలింగ్ ప్రక్రియల సందర్భంగా ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, సెక్టోరల్ అధికారులు వెంటనే స్పందించి తమ వద్ద రిజర్వ్ లో ఉంచిన యూనిట్లను సమకూర్చాలని సూచించారు. యూనిట్లు మార్చడానికి ముందు ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందాన్ని సంప్రదించి వారికి సమస్యను వివరించాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని వెంటదివెంట ఎన్ కోర్ యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. 17–సి డాక్యుమెంట్, పీ.ఓ డైరీ, విజిట్ షీట్, మాక్ పోల్ సర్టిఫికెట్, 17 కాలమ్ ప్రొఫార్మా వంటివి తప్పులు లేకుండా సక్రమంగా పూరించేలా పరిశీలన జరపాలన్నారు. పోలింగ్ ముగిసిన మీదట ఈవీఎంలను జాగ్రత్తగా రిసెప్షన్ సెంటర్లకు చేర్చాలని, వాటిని సరిచూసుకుని స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచే వరకు సెక్టోరల్ అధికారులు అక్కడే అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. సెక్టోరల్ ఆఫీసర్లు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందుగానే క్షేత్రస్థాయిలో సందర్శించి, మౌలిక వసతులను పరిశీలించాలని సూచించారు.

## ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**చొప్పదండి, మే 8 (జనం సాక్షి):** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను చొప్పదండి పట్టణంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నా యకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధి లక్ష్య ంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేస్తున్నదని ,రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకం అమలులో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ -భూమారెడ్డి, కౌన్సిలర్ కొట్టే అశోక్ ,నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, పెరుమండ్ల గంగయ్య గౌడ్ ,నిజానపురం చందు, కొత్తూరి మహేష్, కదారి శంకర్, ముద్దం మల్లేశం, పాషా, కొత్తూరి శంకర్ , మల్లేశం ,యామ తిరుపతి, చీకట్ల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 8 (జనంసాక్షి).** రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మ దిన వేడుకలను వేములవాడ లోని కోరుట్ల బస్టాండ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ చదువుకున్న రోజులలోనే యూనియన్ లీడర్ గా మార్క్ ఫండ్ చైర్మన్గా యూత్ స్టేట్ అధ్యక్షుడిగా చేసి మొదటిసారిగా కరీంనగర్ ఎంపీగా ఎన్నో అభివృద్ధి పనులు చేశాడన్నారు. కరీంనగర్ లో పాస్ పార్టీ కార్యాలయం, కరీంనగర్ నుండి తిరుపతి రైలు, బీడీ కార్మికులకు హాస్పటల్ ఏర్పాటు చేశాడన్నరు.ఇప్పుడు రవాణ,బీసీ శాఖ మంత్రిగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాడన్నారు.ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ , కౌన్సిలర్లు,నాయకులు చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి, పుల్కం రాజు, బింగి మహేష్, అరుణ్ తేజ చారి, అంబాటి చందు, పులి రాంబాబు నాయకులు పాల్గొన్నారు.

## సాలూర మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**బోధన్, మే 8 ( జనంసాక్షి ) :** సాలూరు మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు గ్రామంలోని ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ మేరకు సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లె రమేష్, బుయ్యన్ సురేష్, రమేష్, కేజి గంగారంతో ఆటో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


## ఎంపీ అరవింద్ సమక్షంలో బిజెపిలో చేరిన బీఆర్ఎస్ నాయకులు




**బోధన్, మే 8 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని ఒకటో వార్డు, నాలుగో వార్డ్ నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ఆటో యూనియన్ సభ్యులు బుధవారం పెద్ద ఎత్తున పార్లమెంట్ అభ్యర్థి అరవింద్ ధర్మపురి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి సమక్షంలో ఇం దూరు బిజెపిపార్టీ కార్యాలయంలో పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరా రు. ఆటో యూనియన్ సభ్యులు పోశెట్టి, నరేష్, గణేష్, శ్రీనివాస్, రాజు, జగదీష్, శేఖర్, రాజు,శ్రీనివాస్, మరియు 1వార్డు 4వార్డ్ నుండి నామాల రాకేష్, వినోద్, మల్లయ్య, ఆదిత్య వరిమడ్ల నరేష్ ,శ్రీకాంత్ చారి, మహిపాల్, సంతోష్ నాయక్, రుద్ర లక్ష్మణ్, రాజేశ్వర్, సతీష్, శంకర్ పాటిల్ మరియు 70 మంది కార్యకర్తలు బిజెపిలో చేరారు.

## వీణవంకలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా

### మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**వీణవంక మే 8( జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్లో తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 56 వ జన్మదిన వేడుకలు వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ.ప్రతేక తెలంగాణ ఉద్యమ సమయం లో పొన్నం ప్రభాకర్ పాత్ర మరవలేనిధని.ఎన్ ఎస్ యు ఐ నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ మార్కెడ్ చైర్మన్ గా పార్లమెంట్ సభ్యులుగా ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా వివిధ హెూదాలో ప్రజలకు సేవలు చేస్తున్న పొన్నం ప్రభాకర్ కు మరిన్ని మంచి పదవులు చేపట్టాలని పొన్నం ప్రభాకర్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని వారికి భగవంతుడు నిండు నూరేళ్ళు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.ఎండి సాహెబ్ హుస్సేన్.గంగాడి రాజిరెడ్డి.నల్ల కొండల్ రెడ్డి.మాదాసి సునీల్.మేకల ఎల్లారెడ్డి.ఎండి రజాక్.నల్ల కొండల్ రెడ్డి.ఓరం శ్రీనివాస్.కర్ర తిరుపతిరెడ్డి.చదువు జైపాల్ రెడ్డి.గట్టయ్య.కర్ర రాంగోపాల్ రెడ్డి.పత్తి సమ్మిరెడ్డి.గొట్టే రాజయ్య.పల్లెర్ల కిరణ్. చింతల తిరుపతిరెడ్డి.కొత్తి రెడ్డి రవీందర్ రెడ్డి. ఓరెమ్ రాజ్ కుమార్.బాబురావు.తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాన్ని సందర్శించిన నాబార్డ్ రిటైర్డ్ సిజిఎం



**ఎల్లారెడ్డిపేట, మే 08, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని నాబార్డ్ రిటైర్డ్ సిజిఎం రవీంద్ర బుధవారం సందర్శించారు. సహకార వ్యవస్థను, సహకార రంగాన్ని, సహకార సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సేవలు అందించడంలో ప్రత్యేక పాత్ర వహించడానికి నాబార్డ్ ఇస్తున్న టువంటి కోఆపరేటివ్ డెవలప్మెంట్ ఫండ్ క్రింద అతి తక్కువ వడ్డికి రుణాలు అందించడం జరుగుతుంది. గోదాములు, పెట్రోల్ పంపులు, ఇతరాత్ర పనులకు ఉపయోగించి అభివృద్ధిబాటలో నడిపించేందుకు ఇస్తున్నటువంటి రుణాల సద్వినియోగం పై విశ్లేషణ చేయడానికి డి. రవీంద్రర్ను అపాయింట్ చేయడం జరిగింది. సంఘం ద్వారా అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, మల్టీ సర్వీసెస్ స్కీమ్ కింద రుణాలు పొంది మండల కేంద్రంలో అధునాతన సంఘ కార్యాలయ భవనాన్ని నిర్మించడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలో సంఘ కార్యాలయ భవనం ఆవరణలో రైతులకు ఎరువుల కొరత రాకుండా ఎరువుల నిల్వ చేసుకొనుటకు గాను గోదాము నిర్మాణం కూడా చేయడం జరిగింది. సహకార సంఘ పరిధిలో గల సర్వేపల్లి, బొప్పాపూర్ గ్రామాల్లో గల సంఘం సొంత స్థలంలో 500 మెట్రిక్ టన్నుల గోదాము, బిపిసిఎల్ పెట్రోల్ పంపు కూడా ఈ పథకం కింద నిర్మించడం జరి గింది. అనంతరం బ్యాంకు సంద ర్శించారు. బంగారు అభరణలపై రుణాలు, చిరు వ్యాపారస్తులకు రుణాలు, టూ వీలర్స్కి రుణాలు వంటి కార్యక్రమాలు చేస్తూ రైతులకు సేవలందిస్తూ సహకార వ్యవస్థను, సహకార సంఘాన్ని అభివృద్ధి బాటలో బ్యాంకు నిలుస్తుం దన్నారు.ఆయన వెంట పిడిసిసెల్ అఫీసియల్ సత్యనారాయణ, విష్ణు, సంఘ కార్యదర్శి సనుగుల కిషోర్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**ముస్తాబాద్ మే 8 (జనం సాక్షి )** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కనమేని చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ మరెన్నో జరుపుకోవాలని ఒక దేవుడిని వేడుకున్నట్లు తెలిపారు ఎప్పుడు ప్రజల సమస్యలతో పోరాడుతూ వారి సమస్యకు పరిష్కారం చూపిస్తూ నిరుపేదలకు అండగా ఉంటూ న మంత్రి పొన్నం ప్రభాకర్ జడ్పిటిసి గుండం నరసయ్య, సర్పంచుల కిషన్ రావు, మాజీ జెడ్పిటిసి మెరుగు యాదగిరి గౌడ్ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గజ్జల రాజు, దీటి నరసింహులు,తోట ధర్మేందర్, ఏనుగు వేణు మిరుదొడ్డి భాను, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**చొప్పదండి ,మే 8 (జనం సాక్షి ):**అకాల వర్షం వలన పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఎంపీపీ చిలుక రవీందర్ కోరారు. మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన కూరగాయలు, పండ్ల తోటలు ,పడిపోయిన వరి పొలాల వ్యవసాయ క్షేత్రాలను ఎంపీపీ చిలుక రవీందర్ పరిశీలించారు. ఆరుగాలం కష్టనష్టాలకు ఓర్చి ఎండనక వాడనక కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ఇలా ప్రకృతి వైపరీత్యం వల్ల కురిసిన వాన కు జరిగిన నష్టాన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖ అయిన ఉద్యానవన శాఖ అధికారుల కి సమాచారం అందించి నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని రైతులను ఓదార్చి భరోసా కల్పిస్తూ ఇలాంటి వాటికి అధైర్య పడవద్దు అని ధైర్యంగా ఉండాలని రైతులకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున ఏదైనా సాయం అందించడం కోసం మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఎంపీపీ వెంట రైతులు ఇరుగల మహేందర్ ,సందేవేణి రాజమల్లు యాదవ్, పెద్దెల్లి పోచయ్య మరియు వెల్మ రఘుపతి రెడ్డి, ముద్దం కుమార్, తడగొండ ప్రవీణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది కాంగ్రెస్

## బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి



**యైటింక్లయిన్ కాలని మే 08 (జనంసాక్షి) :** మార్పు మార్పు అని ఓటు వేయించుకొని పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు కాంగ్రెస్ పని అయిందని బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి అన్నారు. బుధవారం ఎల్లంపల్లి, మొర్‌మూర్ గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీలను కలిసి రామగుండం బీజేపీ ఇంఛార్జి కందుల సంధ్యారాణి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీళ్ళు లేవు, డ్యాంలు ఎండిపోయాయి. రైతులు, మత్స్యకారులు నష్టపోయారు. రాహుల్ గాంధీ ప్రధాని అనే ఆలోచనే దండగ ఇక ఇక్కడ ఓటు వేసి ఎం లాభం ఉంటదో ఆలోచించాలన్నారు.. ఉపాధి హామీ కూలి 150 ను 300 రూపాయలు చేసింది మోడీ ప్రభుత్వం. గ్రామాలలో వేసిన రోడ్లు, ఎల్ఈడీ బల్బులు, ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మాణం, గ్రామాలలో నూతన పంచాయితీ భవనాలు, మహిళా రుణాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ లు ఇస్తున్నది మోడీ ప్రభుత్వం. గతం లో బాంబ్ బ్లాస్ట్ లు జరిగేవి మోడీ వచ్చాక దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నాడు. 500 ఏళ్ల అయోధ్య రాముని గుడి కట్టిచ్చింది మోడీ. అటువంటి మోడీ మీదనే కాక రాముని మీద అక్షింతల మీద అడ్డగోలుగా మాట్లాడుతున్నారు నియత్ లేని కాంగ్రెస్ నాయకులు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు 2500 రాలే, పెళ్లైతే లక్షతోపాటు తులం బంగారం రాలే, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు రాలే, రెండు లక్షల రుణమాఫీ రాలే, వడ్ల మీద 500 బోనస్ రాలే, పెన్షన్ 4000 రాలే ఇట్ల ఈ 6 నెలల పాలన ఎంత దుర్భరంగా ఉందో ప్రత్యక్షంగా మీరే చూస్తున్నారు. 100 రోజుల్లో చేస్తానని చెప్పినవి 5 నెలలు అయినా అతి గతి లేదన్నారు. కరోనా కష్టకాలంలో 10 కిలోల ఉచిత బియ్యం ఇచ్చి, 1500రూపాయలు మన అకౌంట్‌లలో వేసి మనల్ని ఆపదలో మోడీ ఆదుకోలేదా అని గుర్తు చేసుకోవాలన్నారు. ఇంట్లో చర్చ పెట్టండి ఇంట్లో చదువుకున్న పిల్లలను అడగండి దేశ ఎన్నికల్లో ఎవరు వస్తె బాగుంటుంది అని అడిగి ఆలోచన చేయాలన్నారు. పెద్దపల్లిలో మోడీని బలపరిచే గోమాస శ్రీనివాస్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాణాల స్వామి, మాడ ప్రభాకర్ రెడ్డి, శాఖపురం కుమార్, యశ్వంత్, బొబ్బిలి రాము, దుర్గం రామకృష్ణ, వేముల రాజ్ కుమార్, ఈసరి నర్సయ్య, బరుపటి నారాయణ, బూడిద హర్ష తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థులను చిత్తుగా ఓడించండి

## ఐఎఫ్‌టీయూయరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ. కృష్ణ



**యైటింక్లయిన్ కాలని మే 08 (జనంసాక్షి) :** రానున్న దేశవ్యాపిత పార్ల మెంటు ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ. కృష్ణ సింగరేణి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం అర్జీ-2, ఆర్జీ-3 ఏరియాలోని పలు పని స్థలాల వద్ద, కార్యాలయాల వద్ద కార్మికులను కలిసి కరపత్రాలను పంచుతూ పార్లమెంట్ ఎన్నికలు, కార్మిక వర్గానికి లాభ నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో నడుస్తున్న ఈ పది సంవత్సరాల పాలనలో రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ప్రజలు, రాష్ట్రాల హక్కులపై దాడులు తీవ్రమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం పూర్తిగా మోదీ చేతిలో కీలుబొమ్మల మారిందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలను సర్వనాశనం చేస్తూ, సింగరేణిని ప్రైవేటీకరణను వేగిరం చేశారని, అనేక చట్టాలను మార్చారని ఆయన గుర్తు చేశారు. కార్మిక వర్గానికి కనీస హక్కులు కూడా ఉండకుండా చేయడంలో భాగంగానే 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, నాలుగు కోడ్లను తీసుకువచ్చారన్నారు. ఈ మరో దఫా మోది నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలో ఉంటే కార్మికులు మరింత నిర్బంధాలకు, నియంత నిర్ణయాలకు చితికిల పడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించి సమస్యలను పరిష్కరించే నాయకులకు ఓటేయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు అశోక్, ఎస్. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక వినోద్ అన్నను గెలిపించండి



**రుద్రంగి మే 08 ( జనం సాక్షి )**ప్రజా గొంతుక పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుక కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బోయిన్పల్లి వినోద్ అన్నను ను భారీ మెజార్టీతో గెలిపించాలని బుధవారం రుద్రంగి మండల టిఆర్ఎస్ నాయకులు మీడియా మిత్రులతో అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి వినోదన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగం సరూప రాణి మహేష్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ లు మాట్లాడుతూ...పార్లమెంటులో ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతును,ఎప్పటికప్పుడు నిలదీసే నాయకుడు వినోద్ అన్నా ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి నాలుగు నెలలు కావస్తున్న ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించారు .కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏండ్లలో చేయలేని అభివృద్ధి ని సీఎం కేసీఆర్10 ఏండ్లలో చేసి చూపెట్టారని అన్నారు. సాగునీరు త్రాగునీరు 24 గంటల ఉచిత కరెంట్, రైతు బీమా, రైతు బంధు, రుణమాఫీ కళ్యాణ లక్ష్మి ,కెసిఆర్ కిట్టు లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి సబ్బండ వర్గాలను ఆదుకున్న వ్యక్తి కేసీఆర్ అని మరొక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ ను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంగ మహేష్, కంటే రెడ్డి, మాడిశెట్టి ఆనందం, మంచే రాజేశం, పుదరీ శ్రీనివాస్, దెయ్యాల నారాయణ, దయ్యాల పెద్దలు, ఉప్పులూటి గణేష్, గెస్ కంటి కొండయ్య, ఈర్ణం రాజేశం, సింగారపు రెడ్డి, కాదాస్ లక్ష్మణ్, ఎండి బాబా, బందెల ప్రదీప్, మేదరి గంగాధర్ బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇంటింటి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

## హాజరవుతున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్



**యైటింక్లయిన్ కాలని మే 08 (జనంసాక్షి) :** నేడు కాలనిలో ఐదు డివిజన్‌లలో, వకీలుపల్లి గనిలో ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాలని పట్టణ కాంగ్రెస్ నాయకలు తెలిపారు. బుధవారం తెలంగాణ చౌరస్తా సమీపంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ ప్రచారం కార్యక్రమం ఉదయం 7గంటలకు వకీలుపల్లి గనిలో ఉద్యోగులను కలుసుకోవడం జరుగుతుందన్నారు. ఆనంతరం కాలనిలోని ఐదు డివిజన్‌లలో ఇంటింట ప్రచారం చేయడం జరుతుందున్నారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణను గెలిపించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలు డివిజన్‌లలో ప్రచారం చేస్తూ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ సమావేశంలో జీ. రాజేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు మారెళ్ళి రాజిరెడ్డి, కార్పొరేటర్లు శంకర్ నాయ క్, ఎస్. శంకర్, జె. దామోదర్ రావు, కిషన్ నాయక్ దేవనపల్లి చక్రపాణి, ఎం. రాజు, ఎ. రాములు, తిరుపతి రెడ్డి, ఎం. రాజేశం, మోతుకు అవినాష్, మారం కుమార్, రాకేష్, అజయ్, ఇరికి రాజేశ్వరి, బండారి సునీత, స్వర్ణ లత, కళవతి, కుమార్‌లు పాల్గొన్నారు.

# వెంకట్రావుపల్లి గ్రామంలో ప్రచారం



**రామగిరి మండలం** వెంకట్రావుపల్లి గ్రామంలోని షాపింగ్ కాంప్లెక్స్, కుమారస్వామినగర్, సీ2 టైప్, ఎన్‌సీ క్వార్టర్స్ నందు కాంగ్రెస్ శ్రేణులు ఇంటింట ప్రచారం చేస్తూ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి, మషుక్ రబ్బానీ, సల్లావుద్దీన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను నమ్మి మోసపోవద్దు

## బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



**మల్లాపూర్ మే08 (జనంసాక్షి)**మండలంలోని ముత్యం పేట్, రాఘవపేట్, మొగిలిపేట గ్రామాల్లో ఉపాధి హామీ మహిళలను కలిసి బాజిరెడ్డి గోవర్ధన్ కారు గుర్తుకు ఓటేయాలని కోరిన బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది ప్రజలు మోసపోయి కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను నమ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు.ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ వాళ్ళ ఆరాచకాలు చేస్తూ ప్రజలని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాస్ జడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వైస్ ఎంపీపీ గౌరీ నాగేష్ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు


# కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిని బోయినపల్లి

## వినోద్ కుమార్ కు ఒక అవకాశం ఇవ్వండి



**వీణవంక మే 8 (జనం సాక్షి)** వీణవంక సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేసే ఎకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని జమ్మికుంట మార్కెట్ మాజీ చైర్మన్ బాలకిషన్ రావు. ముసిపట్ల తిరుపతిరెడ్డి అన్నారు .వీణవంక మండల కేంద్రం లో బస్టాండ్ కూడలి నుండి ఇంటింటికి ప్ర చా రం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.నిరంతరం ప్రజల సేవ కోరే బోయినపల్లి వినోద్ కుమార్ కు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు వేసి ఒక్క అవకాశం ఇచ్చి చట్టసభల్లో పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాయిశెట్టి శ్రీనివాస్.తాళ్లపల్లి మహేష్. రాజమల్లు.సయ్యద్ దావూద్.అరుణ్. స్వామి తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**యైటింక్లయిన్ కాలని మే 08 (జనంసాక్షి)** : బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. రామగిరి మండలం పెద్దంపేట మాజీ ఎంపిటిసి సుందిళ్ల నాగ రాజు తన అనుచరులతో కలిసి ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో బుధవారం మంథనిలో శ్రీధర్‌బాబుని కలిసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగిందని నాగరాజు తెలిపారు. అతనితోపాటు ముస్త్యాల గ్రామానికి చెందిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సుంకర పోతరాజు ముదిరాజ్, రైతు కమిటీ అధ్యక్షులు సుంకరి సమ్మయ్య, వార్డు సభ్యులు కన్నురి మహేందర్, కాజీపేట శ్రీనివాస్, కాజీపేట హరీష్, సుందిళ్ల సంజీవ్, కాజీపేట అభిలాష్, సుందిళ్ల జగదీష్, తదితరులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా మంత్రి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలుచుకుంటామని వారన్నారు.

## బిజెపికి బిఆర్ఎస్ కు రెండు పార్టీల కుబుద్ధి చెప్పాలి కనిమేని చక్రధర్ రెడ్డి



**ముస్తాబాద్ మే 8 (జనం సాక్షి )**ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కారా ్యలయంలో విలేకరులతో మాట్లాడుతున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్లమెంటు కో ఇన్చార్జి కనమేని చక్రధర్ రెడ్డి, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి రైతులందరికీ రైతు భరోసా డబ్బు లు రైతుల ఖాతలో జమ చేస్తుంటే బిజెపి బిఆర్ఎస్ లు ఓర్చు కోలేక పోతున్నాయనీ, రాష్ట్ర రైతులకు భరోసా విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుంటే కావాలని ప్రతి పక్ష పార్టీలు దాన్ని అడ్డుకున్నారు, నిన్న ఒక రోజే 900 కోట్లు రైతుల ఖాతలో వేస్తామన్నారు, రైతు భరోసా ను ఆపా లని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు ఫిర్యాదు చేశారు ఫిర్యాదు చేయడంతో పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్య వరకు రైతు భరోసా ఆపాలని ఎన్నికల కమిషన్ తేల్చి చెప్పడంతో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాని పరిస్థితి ఏర్పడింది దీ, రైతులపై బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు ఉన్న కపట ప్రేమ రైతులు ప్రజలంతా గమనించాలని గ్రామాలలో ఈ రెండు పార్టీలను నిలదీయాలని సరైన బుద్ధి చెప్పాలని అన్నారు

## బిఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ శరత్ రావు



**ముస్తాబాద్ మే 8( జనం సాక్షి )**ముస్తాబాద్ మండలం చికోడు గ్రామంలో ప్రచారంలో భాగంగా ఎంపీపీ జనగామ శరత్ రావు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని ఉపాధి హామీ కూలీలతో సమావేశమై కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధి పనులను వివరిస్తూ వారందరినీ 13వ తేదీ నాడు జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో కారు గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ముస్తా బాద్ ఎంపీపీ జనగామ శరత్ రావు కోరడం జరిగింది మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరేంద్ర చారి, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## ఇంటింటా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**మల్లాపూర్ మే 08(జనం సాక్షి)** .మండల ంలో ని సాతారం గ్రామంలో మంగళవారం ఉద య ం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోత వేణి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో మరియు గ్రా మ కాంగ్రెస్ నాయకులు కలిసి ఇంటింటా ప్రచా రం నిర్వహిస్తూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డు లను పంపిణీ చేసిన ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ అందజేస్తూ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్య ర్థి టీ. జీవన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని వారి కోరారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గు ర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎంపీటీసీ గున్నల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సు ద్దాల మురళి, దావతి ముత్యం, ఎర్ర నరేష్ , అశోక్ వేములవాడ ఆశాలు, గడ్డం లింగారెడ్డి ,‾ , తదితరులు పాల్గొన్నారు .

# రాముడి అక్షింతలతో కూడా రాజకీయం చేస్తున్నారు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రుద్రంగి మే 8 (జనం సాక్షి )**రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు తో కలసి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్మాట్లాడుతూ...రుద్రరగి గ్రామని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం దానికి ప్రత్యేక ప్రణాళిక వేసుకున్నాం.మన గ్రామానికీ ఈ ఎన్నిక మనకు సవాలు బయటి వ్యక్తులు ఎమ్మెల్యే గ్రామానికీ ఎన్నీ ఓట్లు వస్తాయి అని చూస్తున్నారు.మన గ్రామం ఒక్కటిగా ఉండి మన గ్రామం నుండి ఎక్కవ ఓట్లు వేసి భారీ మెజరిటీ ఇద్దాం.మన రుద్ర%శీ%గి మండలానికి ఎక్కవ నిధులు వస్థాయి మన ఊరి బిడ్డగా మీరూ అడిగింది కాదనకుండా,నిధులు రాకున్నా సైడ్ డ్రైనేజీ నిర్మించుకున్నాం.మే 13నా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలో వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించాలి.పది సంత్సరాల బీజేపి పాలన లో దేశంలో పేద వారు మరింత పెదలుగా మారారు.బీజేపి పాలనలో ప్రజలకు నల్లధనం చేస్తానని రైతులకు నల్ల చట్టాలు తెచ్చారు. నిరుద్యోగం పెరిగేలా చేశారు.జన్ దన్ ఖాతాల్లో నల్లధనం 15లక్షలు వేస్తానని మోసం చేశారు.నిత్యావరాల ధరలను ఆకాశానికి అంటించారు.బీజేపి వారు 400 సీట్లు ఇవ్వాలని అంటున్నారు.బీజేపి నీ గెలిపిస్తే రాజ్యాంగం రద్దు చేస్తారు.బిసి ఎస్సీ ఎస్టీ ల రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రలో భాగంగా 400 సీట్లు అడుగుతున్నారు.రాష్ట్రంలో ఇప్పటికే బిఆర్ఎస్ పనీ అయిపోయింది పది సంవత్సరాల వారి పరిపాలనలో భూ కబ్జాలు, టెలిఫోన్ ట్యాపింగులు, అవినీతి ఆరోపణలు, నాణ్యతలేని కట్టడాలను కట్టారు. కెసిఆర్ పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదు అధికారం పోయాక ప్రజలు గుర్తుకు వచ్చి బస్సుయాత్ర చేస్తున్నారు.బండి సంజయ్ మన ప్రాంతానికి చేసింది ఏమీ లేదు.బిజేపి వారు దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్నారు.రాముడి అక్షింతలతో కూడా రాజకీయం చేస్తున్నారు.అక్షింతలు కళ్యాణం తర్వాత, విగ్రహ ప్రతిష్టాపన తర్వాత పంచుతారు కని బీజేపి వారు ఓట్ల కోసమే నెల ముందు పంచారు. రాహుల్ గాంధీ దేశంలో పాదయాత్ర చేసి పెద ప్రజల సంక్షేమం కోసం పాటుపడతాని హామీ ఇచ్చారు.దేశ సంపద అన్ని వర్గాల ప్రజలకు అందజేస్తాం.దేశంలో పాంచ్ న్యాయ పేరిట సంక్షేమ పథకాలు అమలు.వెలిచాల రాజేందర్ రావు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గట్ల మీనయ్య, డిసిసి కార్యదర్శి చేలకల తిరుపతి, మాజీ సర్పంచ్ తర్రే ప్రబలత మనోహర్,తూమ్ జలపతి, మండల ఉపాధ్యక్షుడు తర్రే మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగ నరసయ్య, గండి నారాయణ,కొమిరే శంకర్,ఇప్ప మహేష్, మాడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, సూర యాదయ్య, , ధర్నా మల్లేశం, వడ్ల నారాయణ, పూధరి మహిపాల్,ఎర్రం అరవింద్, హీరోజీ,దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్గంధం మనోజ్, దాసరి గంగరాజం , పరం ధాములు, ఎర్రం రాజలింగం, ద్యావల దిలీప్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి గాలికి రేకుల ఇల్లు కూలింది



**ముస్తాబాద్ మే 8 (జనం సాక్షి )**

ముస్తాబాద్ మండలం మొయినికుంట గ్రామంలో అకాల వర్షానికి గాలుల ఎండి అన్వర్ రేకుల ఇల్లుపూర్తిగా లేచిపోయి పూర్తిగా కూలిపోయింది, ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో మైనార్టీ నిరుపేదలు ఆ యొక్క కుటుంబాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షులు, బండి లక్ష్యం పతి, ఎడ్ల రాజనర్సు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులను కోరారు

## వడ్డాపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించిన మాజీ సర్పంచ్

**ఎడపల్లి, మే 8 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోని వడ్డాపల్లి గ్రామంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా బుధవారం ఎడపల్లి మండలం వడ్డాపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సునీత సరి దాస్, ఉపాధిహామీ బోధన్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ సరిదాస్ లు వడ్డాపల్లి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి గ్యారెంటీ కార్డుల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపిం చాలని ఈ నెల 13వ తారీకు నాడు చేయి గుర్తుకు ఓటేసి పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక గెలిపించాలని కోరారు.

## బిజెపి కేంద్రంలో మరో 50 ఏళ్లు అధికారంలో ఉంటుంది

### మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మొలుగూరి కిషోర్



**కరీంనగర్ బ్యూరో, మే 08 (జనం సాక్షి) :** బుధవారం రోజు 23వ డివిజన్ ఆదర్శనగర్ లో కరీంనగర్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు కొరకు ఇంటింటికి ప్రచారం చేయడం జరిగి ంది. ఈ సందర్భంగా మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మొలుగూరి కిషోర్ మాట్లాడుతూ... కేంద్రంలో మరో 50 ఏళ్లు అధికారంలో ఉంటుందని మోడీ పాలనను చూసి దేశ ప్రజలు మోడీ కి మద్దతు తెలుపుతున్నారు. నాలుగు రోజుల తర్వాత రాహుల్ గాంధీ, కేసీఆర్ దుకాణాలు బంద్ అయిపోతాయని రాష్ట్రంలో కాంగ్రెస్ ఎక్కువ రోజులు ఉండదని బీసీలంతా సంఘటితమై బండి సంజయ్ ని అధిక మెజారిటీతో గెలిపించి నరేంద్ర మోడీ ని మరోసారి ప్రధానమంత్రి చేయాలని ప్రచారంలో మొలుగూరి కిషోర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుధ, శారద, కొత్తకొండ సంపత్, రాము, ప్రవీణ్ కుమార్, వెంకటేష్ , రమాదేవి, శాంత , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా

### ఎడపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రచారం

ఎడపల్లి, మే 8 ( జనంసాక్షి ) : కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం బోధన్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు బుధవారం మేడిపల్లి మండలంలోని గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ డల్లా సురేష్ మహాజన ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. డల్లా సురేష్ మహాజన్ తో పాటు బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి పానుగంటి సాయిలు మాదిగ, బోధన్ మండల అధ్యక్షుడు కన్యకర్ గంగాధర్ , ఎడపల్లి మండల అధ్యక్షుడు భాషల్ల సాయిలు మాదిగ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# ఉపాధి హామి కూలీల వద్ద కాంగ్రెస్ ప్రచారం



ఎల్లారెడ్డిపేట, మే 08, (జనంసాక్షి): ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు, చేతి గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. రాగట్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సిరిపురం నరేందర్ చల్ల ప్యాకెట్లను పంపిణీచేశారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని ఎన్నికల కోడ్ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల హామి ప్రకారం 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సహాయం, గృహజ్యోతి పథకం కింద అర్హులైన మహిళలందరికి నెల నెల 2500 చొప్పున పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. బండలింగంపల్లి, వెంకటాపూర్, పదిర, హరిదాస్‌నగర్, తిమ్మాపూర్, దుమాల తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉపాధి హామి కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాగట్లపల్లెలో ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపిటిసి నేవూరి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహేందర్ యాదవ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## పొన్నం ప్రభాకర్‌గౌడ్ జన్మదిన వేడుకలు




ఎల్లారెడ్డిపేట, మే 08, (జనంసాక్షి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మండల గౌడ సంఘం కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు కోల నారాయణగౌడ్, కదిరే అంజాగౌడ్, పందిర్ల లింగ గౌడ్, పొన్నం బాలకిషన్‌గౌడ్, మర్తనపేట లక్ష్మణ్‌గౌడ్, బుచ్చయ్య గౌడ్, గంట వెంకటేశ్‌గౌడ్, నిమ్మల వేణు గౌడ్, పందిర్ల శ్రీనివాస్, స్వామిగౌడ్, బుచ్చిలింగి సంతోష్‌గౌడ్, కదిరే కిషన్, పొన్నం రాములు, కదిరే చంద్రయ్యగౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు, ఎడ్ల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పోచమ్మవాడ బిఆర్ఎస్ శ్రేణులు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పోచమ్మ వాడ కు చెందిన మాజీ వార్డు సభ్యులు లేశెట్టి రజిత రాజు, కిసాన్ సెల్ మంథని పట్టణ అధ్యక్షులు నరేష్ ఓదెలు ఆధ్వర్యంలో శివ నాగపురి (పోచమ్మ వాడ) చెందిన రావుల లింగేశం తో పాటు 100 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన విశ్వ బ్రాహ్మణ సంఘం



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డుకు చెందిన దాదాపు 200 మంది విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. 7వ వార్డు విశ్వ బ్రాహ్మణ వీధిలో ఏర్పాటు చేసిన సభలో వారందరికీ మంత్రి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ ముగియగానే వార్డులో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామని, విశ్వ బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కొరకు సహకారం అందిస్తామని, చదువుకున్న యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంథని విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గర్రెపల్లి రాజవీరు, సదానందం, నందం, సమ్మయ్య, రమేష్, మోహన్ తదితరులతో పాటు 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంబోజు సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డుకు సంబంధించిన విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు, సీనియర్ పెద్ద మనుషులు, మహిళా సోదరీమణులు, యువకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాగా ఈ కార్యక్రమానికి 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనుముల సతీష్ అధ్యక్షత వహించగా మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి వైస్ చైర్మన్ సీపతి బానయ్య, ప్రచార కమిటీ కన్వీనర్ వొద్నాల శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కౌన్సిలర్లు వి. కె. రవి, చొప్పకట్ల హనుమంతు, కుర్ర లింగయ్య, గుండా విజయలక్ష్మి– పాపారావు , కొట్టె పద్మ– రమేష్ , నక్క నాగేంద్ర – శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరాంబట్ల సంతోషిణి, మూల సరోజన, అజీమ్ ఖాన్,ముస్కుల సురేందర్ రెడ్డి, బందారి ప్రసాద్,7వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కాల నిహారిక, మంథని సురేష్, అంకూస్, అక్బర్, అయిటిపాముల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం



రామగుండం, మే 8, (జనంసాక్షి) : రామగుండం పట్టణంలోని 21వ డివిజన్ పరిధిలోని విద్యుత్‌నగర్ కాలనీ లో బుధవారం. బిఆర్ఎస్ రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు .పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆదరించి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.బ్యాలెట్ నమూనా చూపిస్తూ రెండవ నంబరుమీద ఉన్న కారు గుర్తు పై నొక్కలని కోరారు.ఈ ప్రచారంలో నాయకులు శివరాత్రి గంగాధర్,ఎండి అతహారుదిన్, తదితరులు పాల్గొన్నారు

## పెద్దంపేటలో ప్రమాదవశాత్తు ఈతవనం దగ్ధం

రామగుండం, మే 8, (జనంసాక్షి) :అంతర్గం మండలంలోని పెద్దంపేట గ్రామ శివారు లో మంగళవారం ప్రమాదవషాత్తు నిప్పంటుకుని ఈత వనం దగ్ధమైంది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ఈత చెట్లు మంటలకు అహుతి అయ్యాయి. అదే గ్రామానికి చెందిన గీత కార్మిక సంగం మాజీ గ్రామ అధ్యక్షులు పైడిపెల్లి వెంకట స్వామికి చెందిన కళ్ళు గిస్తున్న ఈత చెట్లతో పాటు. నిచ్చన ఇతర కల్లుగీత పనిముట్లు కాళీ బూడిదయినట్లు బాధితుడు తెలిపాడు. ప్రభుత్వ పరంగా ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు తెలిపాడు కాగా మధ్యాహ్నం ఆకస్మాత్తుగా గాలి దుమారం రావటంతో మంటల వ్యాప్తిచెందింది

# కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

మంథని, (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతున్నది. రామగిరి మండలం పెద్దంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ చింతపట్ల నాగరాజు, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు, టిఆర్ఎస్ మంథని మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సంపత్ కుమార్, రామగిరి మండల బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు కొండ శ్రీనివాస్ తదితరులు బుధవారం మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఉపాధి హామీ కూలీలతో నర్సింగ్రావు



మల్లాపూర్ మే08(జనంసాక్షి) మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలతో కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అయిన జీవన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు .మీకు మా ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పథకాన్ని అందిస్తానని మాట ఇచ్చారు. తర్వాత ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుండ్రా శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి , టౌన్ ప్రెసిడెంట్ మిట్టపల్లి జీవన్ రెడ్డి ,సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మారెడ్డి , కోటగిరి ఆనంద్ గౌడ్ ,ఉప్పులోటి సురేష్ ,ఎర్ర భూమయ్య ,బందారి రమేష్, ఎంపీటీసీ మల్లయ్య సత్తమ్మ, తిప్పిరేని రాజేశం, గడ్డం అశోక్ రెడ్డి ,రామ లక్ష్మణ్, నవనంది నరసయ్య ,ఉప్పులూటి దిలీప్, ఇట్టెడి నారాయణరెడ్డి సిర్పూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపు రెడ్డి , తెడ్డు ఆనంద్ సురక్ష , మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పెద్దపెల్లి ఎంపీగా కొప్పులను గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే చందర్



రామగుండం, మే 8, (జనంసాక్షి) :పెద్దపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన రామగుండం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా గీత కార్మికులను కలిసి..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలనను వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించుకొని.. కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

# ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టండి

## కారు గుర్తుకే ఓటెయ్యండి

**గోదావరిఖని, మే 8, (జనంసాక్షి) :**ప్రజా సమస్యలపై పార్లమెంటులో ప్రజల తరపున గొంతెత్తాలంటే..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్‌తో కలిసి పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం స్థానిక ప్రధాన చౌరస్తాలో పారిశుద్ధ్య కార్మికులను కలిసి..కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నమ్మి మోసపోవద్దని వారు పిలుపునిచ్చారు.గత ఎన్నికల్లో చేసిన పొరపాటును సరిదిద్దుకొని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేసిఆర్‌కు మద్దతుగా నిలిచి.. భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

# తడిసిన ప్రతి గింజను కొంటాం

## ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్



**గోదావరిఖని, మే 8, (జనంసాక్షి) :**పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం రైతన్న లకు.. రైతు బంధువులకు రాజ్‌ఠాగూర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్‌బాబు స్వయంగా ఫోన్లో మాట్లాడారు.అకాల వర్షానికి తడిసిన ధాన్యం.. ప్రతి గింజను కొంటాం.. రైతులు అధైర్యపడకండి..ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ తెలిపారు.తడిసిన ప్రతి గింజను కొంటామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా రైతులందరూ అధర్యపడవద్దని భరోసాను కల్పించారు.రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ రైతంగానికి సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని..ఎవరైనా అధికారులు గానీ..సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తే రైతాంగం తన దృష్టికి తీసుకురావాలని,వెంటనే రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన అరేంద బిఆర్ఎస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఆరెంద గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు పలువురు బుధవారం మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో మిట్ట సదువలి, జిమిడి రాజు,మిట్ట రాజు, జాడి బనయ్య, ఎట్టం సది తదితరులు చేరగా వారికి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, వైస్ ఎంపీపీ స్వరూప్, కాంగ్రెస్ నాయకులు ఊట్ల అనిల్ రెడ్డి, కుడుదుల వెంకన్న, రావికంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన జెసిబి యజమానులు



**శంకరపట్నం,మే08(జనం సాక్షి):**అక్రమంగా మట్టి ని జెసిబి తో తవ్వకాలు చేపట్టి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన జెసిబి యజమానుల పై శాఖ పరంగా చర్యలు తీసుకున్నట్లు శంకరపట్నం తాసిల్దార్ జోగినపల్లి అనుపమ రావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అనుపమ రావు పూర్తి వివరాలను వెల్లడించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలో కొత్తగట్టు గ్రామంలో అక్రమంగా జెసిబి లతో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి కొత్తగట్టు గ్రామానికి చెందిన గుడ్డి లింగయ్య అలియాస్ మస్కట్ లింగయ్య, గొల్ల పల్లె గమానికి చెందిన చెన్నవేని శ్రీనివాస్ అనే వ్యక్తులు సొంత జెసిబి టీఎస్ 02 ఎఫ్ సి 0341 లతో మట్టి తరలించగా గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ చేసి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రెవెన్యూ శాఖ పరంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, జరిమానా శ్రీనివాస్ కు 50, వేలు, లింగయ్య కు 10 వేలు జరిమానా వేసినట్లు పేర్కొన్నారు. అట్టి జరిమానా రూపాయలను చెన్నవేని శ్రీనివాస్ 50, వేలు గడ్డి లింగయ్య 10 వేల రూపాయలు ఎస్ టి ఓ లో జమ చేసి ఎస్ టి ఓ ఓచర్లను తాసిల్దార్ కార్యాలయంలో అందజేసినట్లు తాసిల్దార్ జోగినపల్లి అనుపమ రావు తెలిపారు. మండల పరిధిలో అక్రమంగా జెసిబి లతో మట్టిని తరలిస్తే రెవెన్యూ శాఖ పరంగా జెసిబి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జెసిబి యజమాలను హెచ్చరించారు

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పర్వం



**మంథని, (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరికలపర్వం కొనసాగుతున్నది. పెద్దపల్లి జిల్లా మంథని మండలం కాకర్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మంథని పట్టణంలో ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో మెండే రాజయ్య, బిఆరెస్ పార్టీకి చెందిన కాకర్లపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ ఇసెంపల్లి మహేందర్, వార్డ్ మెంబెర్ ఎనగందుల రవి, నాయకులు,కార్యకర్తలు, మహిళలు దాదాపు 40 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. వారికీ మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**బోయిన్ పల్లి మే 08 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్ , ముదుగంటి ఎఎండి బాబు, ఎల్లేష్, వినోద్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## మండలంలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

**రామగిరి, మే 8, (జనంసాక్షి) :**రామగిరి మండల కేంద్రంలోని సెంటనరీ కాలనీలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించారు కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్ మరియు వారసంతలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవక్క కొమురయ్య గౌడ్, రామగిరి ప్రచార కమిటీ అధ్యక్షుడు ముస్త్యాల శ్రీనివాస్, ఎంపీటీసీ కొప్పుల గణపతి, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, నాయకులు మైదం వరప్రసాద్, కాటం సత్యం, సంతోష్ మహిళా నాయకులు ఉమా, మల్లేశ్వరి, రజిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో సొంత గూటికి చేరిన తాజా మాజీ సర్పంచ్

**రామగిరి, మే 8, (జనంసాక్షి) :**రామగిరి మండలం పెద్దంపేట తాజా మాజా సర్పంచ్ చింతపట్ల నాగరాజు బుధవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో నాగరాజు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా పెద్దంపేట సర్పంచిగా ప్రజల్లోమంచి ఆదరణఉన్న నాయకుడుగా కొనసాగా గ్రామ అభివృద్ధికై సర్పంచ్ గా అప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరగా మళ్లీ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరగ మంత్రి శ్రీధర్ బాబు నాగరాజును పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## బీఎల్ఓ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం

**గోదావరిఖని, మే 8, (జనంసాక్షి) :** రామగుండం నియోజకవర్గంలోని బీఎల్ఓ సూపర్వైజర్లతో ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అధ్యక్షతన బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇట్టి సమీక్షా సమావేశంలో రామగుండం తహసిల్దార్ కుమారస్వామి, డిప్యూటీ తహసిల్దార్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## 11వ డివిజన్‌లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



**గోదావరిఖని, మే 8, (జనంసాక్షి) :**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలు ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరవేస్తూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణని భారీ మెజారిటీతో గెలిపించాలని 11వ డివిజన్‌లో కార్పొరేటర్ అండ్ యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రచారం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ సతీమణి మనాలి టాగూర్ హాజరై పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.అనంతరం ఇంటింటికి వెళ్లి డోర్ స్టిక్కర్స్ అంటిస్తూ కరపత్రాలు ఇస్తూ ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారంలో జోనల్ క్లస్టర్ పాతపల్లి రవికుమార్ యాదవ్ డివిజన్ క్లస్టర్ ఇంజాపూరి పులిందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోదాటి వినోద్ కుమార్ ముత్తునూరి రంగు లక్ష్మి, రేవెల్లి మీనయ్య, గీతా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



**హుజురాబాద్, మే 7 ( జనం సాక్షి ) :** హుజూరాబాద్ లో బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్ ఆధ్వర్యంలో జన్మదిన కేక్ను కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తూ ప్రజలకు చేరువవ్వాలని ఆకాంక్షించారు. అనంతరం కరీంనగర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పుష్పగుచ్చాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాలలో టిపిసిసి ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్, పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, నాయకులు సందమల్ల బాబు, తిప్పారపు సంపత్, నేరెళ్ళ మహేందర్ గౌడ్, దేశిని కోటి. జిల్లెల తిరుపతి రెడ్డి, దుబాసి బాబు. బీఆర్ గౌడ్, రాహుల్, కిరణ్ రెడ్డి, సాజీద్, కోడెం నరసింహం, జంగా అనిల్, పంజాల వేముల సదానందం, ముక్క రవితేజ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ లక్ష్యం

పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించండి

బీఎస్పీ అభ్యర్థి మారపెల్లి మొగిలయ్య

**హుజురాబాద్, మే 8 ( జనం సాక్షి ) :** బహుజన బిడ్డల బతుకులు మారాలంటే బీఎస్పీ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మారపెల్లి మొగిలయ్య కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఎంపీ అభ్యర్థి మారపెల్లి మొగిలయ్య పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలలో, గడప గపడ తిరుగుతూ బహుజన సమాజ్ పార్టీ లక్ష్యాలను, ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మొగిలయ్య మాట్లాడుతూ...బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బీఎస్పీ పార్టీ పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచిన కూడా బీజేపీలోకి వెళ్తారన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటేసి తనను గెలిపించి పార్లమెంట్లోని నియోజక కల్పించాలని మొగిలయ్య కోరారు.